
## గణేషునికి ఘన వీడ్కోలు



వినాయకుని శోభాయాత్ర దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్28 ప్రభాతవార్త:** కొల్చారంలో ఛత్రపతి శివాజీ గణేష్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రులు విశేష పూజలు అందుకున్న వినాయకునికి గురువారం ఘన వీడ్కోలు పలికారు. వివిధ రకాల పూలతో ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో వినాయకుడిని ఉంచి గ్రామంలోని పురవీధుల గుండి ఊరేగిస్తూ దప్పుచప్పుళ్ల మధ్య యువకులు నృత్యా లు చేశారు. వినాయకుని శోభాయాత్రతో పండుగ వాతావరనం ఏర్పడింది.అనంతరం నిమజ్జనం చేవారు. ఛత్రపతి శివాజీ గణేష్ అసిసోయేషన్ సభ్యులు ప్రసాద్, సాకేత్, దీక్షిత్, క్రాంతి, జశ్వంత్, అఖిల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మైత్రి వనంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసును ఛేదించినట్లు సీపీ శ్వేత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈనెల 14న మైత్రివనం ప్రగతినగర్ అత్మీయ అపార్టుమెంట్‌లో నివాసముంటున్న నాగలక్ష్మిని దుబ్బాక మండల పెద్దచీకోడు గ్రామానికి చెందిన చాకలి రవి అలియాస్ పున్న రవి ఇంట్లోకి చోరబడి తుపాకితో బెదిరించి బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు తెలిపారు. కేసును త్వరగా చేధించడానికి ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి, త్రీ టౌన్ సీఐ భాను ప్రకాష్ నేతృత్వంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి టీం సభ్యులు గురువారం నిందితున్ని పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. జూన్‌లో మీ సోయాప్ ద్వారా ఒక లైటర్ పిస్టల్ కొనుగోలు చేశారని తెలిపారు. నిందితుని నుంచి లైటర్ పిస్టల్(పిస్టల్ గ్యాస్ గన్), బంగారు ఆభరణాలు, పల్సర్ మోటర్ సైకిల్, రెండు సెల్‌ఫోన్లు, మారు వేషం కోసం ఉపయోగించిన వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు చేధించడంలో కీలకపాత్ర వహించిన ఏసీపీ సురేందర్‌రెడ్డి, సీఐ భాను ప్రకాష్, సిబ్బంది అఫ్జల్, శ్రీనివాస్, స్వామి,కిషన్,నర్సింలు, శ్రీకాంత్, జగన్‌లను అమె అభినందించారు.



సంగారెడ్డిలో భరోసా కేంద్రంలో 3వ వార్షికోత్సవం జరుపుకుంటున్న దృశ్యంల

## భరోసా కేంద్రంలో ఘనంగా 3వ వార్షికోత్సవం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో మహిళల, బాలికల భద్రత కొరకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రంలో గురువారం 3వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ పి అశోక్ కేక్‌కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అశోక్ మాట్లాడుతూ సమస్యలతో భరోసా కేంద్రాలకు వచ్చిన మహిళలకు సత్వర న్యాయం అందేలా చేయడంలో భరోసా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. జిల్లా వెల్ఫేర్ అధికారి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, సిడబ్ల్యుసి, సఖి తదితర కేంద్రాల అధికారుల సహకారంతో మూడు వసంతాలలో నమోదైన 323 ఫోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు 76లక్షల రూపాయల పరిహారం ఇప్పించడంతో జయవంతం అయ్యారన్నారు. శిక్షలకు పాల్పడిన వ్యక్తులపై శిక్ష పడితేనే ప్రజల్లో పోలీసులపై నమ్మకం కల్గుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్‌పి రమేష్ కుమార్, మహిళా పోలీస్ ఠాణా ఇన్స్‌పెక్టర్ మహేష్ గౌడ్, సంగారెడ్డి పట్టణ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, మహిళా పిఎస్ ఎస్ఐ పూలబాయ్, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## 300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు

### 30న పనులను ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు



విలేకరులతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

**నంగునూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్మెట్ట గ్రామంలో 60 ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఈనెల 30న రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభిస్తారని జడ్పీటిసి తడిసిన ఉమావెంకటరెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 30న నర్మెట్ట గ్రామంలో అధునిక టెక్నాలజీతో నిర్మించబోయే పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి హరీష్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల ఈదుగా పనులు ప్రారంభించనున్నారు. మండలానికి పామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు చేసిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో 5 వేల మంది పామాయిల్ రైతులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు,నాయకులు రాగుల సారయ్య, కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, దువ్వల మల్లయ్య, పురేందర్, ఎం.డి.అజిత్, బాబు, బద్దిపడగ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తి



భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నేటి యువత, విద్యార్థులు, భగత్‌సింగ్ స్ఫూర్తిని అదర్శంగా తీసుకోవాలని ఏఐవైఎఫ్, ఐటీయూసి జిల్లా కార్యదర్శులు కనుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్,ఐటీయూసీ అధ్వర్యంలో అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భారత స్వాతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్ అని అన్నారు. స్వాతం త్ర అకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరగంగా అంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వాములు చేసిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు. 14 యేండ్లకే భారత సా వ్వతంత్ర సంగ్రామంలోకి అడుగులేసి 23 యేండ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క భగత్‌సింగ్ అన్నారు. నేటీ విద్యార్థులు, యువత అయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అనాటి వారి త్యాగాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి సుధాకర్, రాజు, సురేందర్, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికే టికెట్ ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికే అదిష్టానం టికెట్ ఇవ్వాలని ఆ పార్టీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరించకే అభ్యర్థుల జాబితాను అధిష్టానం ప్రకటించాలన్నారు. గత ఎన్నికల వలే రాష్ట్రంలో ఇష్టాను సారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే మల్లి ఒడిపోవడం కాయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, స్వామి, మల్లేష్, నవీన్, నార్సగౌడ్, కిషన్, శివకుమార్, కోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు

# ఆయిల్‌ఫామ్ వెన్నెముక



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పార్థసారథి

### రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ పార్థసారధి

**ములుగు, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ సాగుతో తక్కువ ఖర్చుతో దిగుబడి మొదలైనప్పటి నుండి సుమారు 30 సంవత్సరాల వరకు ఎకరాకు సంవత్సరానికి రూ.లక్షా 40వేల వరకు ఆదాయం వస్తుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు ఆయిల్‌ఫామ్ వెన్నెముకలాగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సి.పార్థసారథి అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీలో ఒకరోజు ఆయిల్‌ఫామ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ పార్థసారథి, రాష్ట్ర ఉద్యానవన కమిషనర్ ఎం.హన్మంతరావులు హాజరై హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ నీరజ ప్రభాకర్‌తో కలిసి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం మూలంగా సంవత్సరం పొడవునా భూగర్భ జలాలు అధికంగా లబిస్తూ రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ తోటల పెంపకానికి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ఆయిల్‌ఫామ్ తోటల పెంపకానికి సంవత్సరానికి 365 రోజులు నీరు అందించాల్సిన అవసరం ఉందని, అందుకు తగ్గట్టు రాష్ట్రంలో 30 లక్షల బోర్వెల్స్ ఉన్నాయని, వాటి కింద 40 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 2 లక్షల ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు జరుగుతుందని, రానున్న 5 సంవత్సరాల కాలంలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. అంతర్జాతీయంగా ఆహారం, కాస్మోటిక్స్, ఫ్యాక్టరీలలో లూబ్రికేంట్స్, సబ్బులు, క్యాండిల్ తదితర 200 రకాలుగా అయిల్‌ఫామ్‌ను ఉపయోగిస్తున్నారని, ఆయిల్‌ఫామ్ పంటకు డిమాండ్ తగ్గే ప్రసక్తిలేదని వారు అన్నారు. దేశంలో వంట నూనెలకు సంబంధించి 65 శాతం కేవలం పామాయిల్ మీదనే ఆధారపడి ఉందని, దేశానికి సరిపడే పామాయిల్ దేశంలో ఉత్పత్తి కాకపోవడం మూలంగా వేల కోట్ల రూపాయలు విదేశీ మారకద్రవ్యాన్ని వెచ్చించి ఇతర దేశాల నుండి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ మరియు ఈశాన్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఆయిల్‌ఫామ్ సాగు అవుతుందని, రాష్ట్రంలో ఉద్యానవన శాస్త్రవేత్తలు పరిశోధించిన మీదట రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఆయిల్‌ఫామ్ తోటల పెంపకానికి అనుకూల వాతావరణం ఉందని తేలడంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించే ఆయిల్‌ఫామ్ తోటల పెంపకానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి మొక్కలను ఉచితంగా అందించి 80 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించి ప్రోత్సహిస్తుందని, పండించిన పంటను మార్కెట్ ద్వారా స్థానికంగా కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా నెలకొల్పుతున్న 14 ఫ్యాక్టరీలకు తరలించి వారం రోజులలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని ఆయన తెలిపారు. ఒక ఎకరంలో వరి పండించడానికి వాడే నీటితో 5 ఎకరాల ఆయిల్‌ఫామ్ తోటను సాగు చేయవచ్చని అన్నారు. ఆయిల్‌ఫామ్ తోట చుట్టూ శ్రీగంధం మొక్కలను పెట్టే విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. 2014లో రాష్ట్రంలో కేవలం 30వేల ఎకరాలలో మాత్రమే ఆయిల్‌ఫామ్ సాగు కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల మూలంగా మరో లక్షా 45వేల ఎకరాలలో ఆయిల్‌ఫామ్ పంట సాగు జరుగుతుందన్నారు. మిగతా పంటలకు ఇస్తున్నట్లుగానే ఆయిల్‌ఫామ్ పంటకు కూడా కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర అందించాలని వారు అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయానికి గతంలో విసిగా పని చేసిన నేను ఈ కార్యక్రమానికి హాజరుకావడం సంతోషంగా ఉందని ఈ విశ్వవిద్యాలయంలో ఉద్యానవన పంటల పరిశోధన విరివిగా జరగాలని విద్యార్థులను భాగస్వాములను చేసి పరిశోధన ఫలితాలను రైతులకు అందించాలని ఆయన సూచించారు. అనంతరం రాష్ట్ర ఉద్యాన కమిషనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ తోటల పెంపకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం అవుతున్నాయని, రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఆయిల్‌ఫామ్ తోటలను పెంచాలని, సాంప్రదాయ పంటలకు అలవాటుపడ్డ రైతులను ఆయిల్‌ఫామ్ తోటల పెంపకంవైపు మళ్ళించాలని అన్నారు. రానున్న రోజుల్లో అశ్వరావుపేటలో ఆయిల్‌ఫామ్ సీడ్స్ గార్డెన్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వార్షిక నివేదిక ప్రతులను ఆవిష్కరించారు. అంతకు ముందు యూనివర్సిటీలో ఆయిల్‌ఫామ్ గెలలు, మొక్కలు తదితర వాటిని ప్రదర్శించగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు, రైతులు, అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హార్టికల్చర్ అడ్వైజర్ శ్రీనివాస్‌రావు, ఇండియన్ ఆయిల ఫామ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ సురేష్, గజ్వేల్ ఆర్డీఓ బిన్సిలాల్, స్థానిక తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఉద్యాన శాఖ జిల్లా అధికారులు, ఉద్యాన శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహనలో నిర్లక్ష్యం వహించిన సర్పంచ్, కార్యదర్శిని సస్పెండ్ చేసిన కలెక్టర్

**అల్లాదుర్గం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రెడ్డిపల్లి సర్పంచ్ నర్సమ్మ, పంచాయితీ కార్యదర్శి సత్యనా రాయణలను కలెక్టర్ రాజర్షిషా గురువారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచా యితీ అధికారి సాయిబాబ తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా నియ మితులైన నర్సమ్మ పనులను నర్సమ్మ తనయుడు జోక్యం చేసుకుంటూ, ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తూ, పంచాయితీ నిధులను దుర్విని యోగం చేస్తున్నాడని ఉప్పరి సాయి కుమార్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా గ్రామంలో విచారణ నిర్వహించి సర్పంచ్, కార్యదర్శిలకు నోటీసులు జారీ చేశామన్నారు. నోటీసులను భేఖాతరు చేస్తూ వచ్చారన్నారు. 2 నెలలకు ఒకమారు గ్రామ సభ నిర్వహించాల్సి ఉండగా 3 నెలలు గడుస్తున్నా సభను నిర్వహించలేదన్నారు. గ్రామంలో నర్సరీ నిర్వాహణ, శానిటేషన్‌పై నిర్లక్ష్యం, పగటిపూట వీధి దీపాలు వెలగకుండా థర్డ్ వైర్ ఏర్పాటు చేసుకోవాలని అధికారులు పలు మార్లు ఆదేశించి 4 సంవత్సరాలు గడుస్తున్నా థర్డ్ వైర్ ఏర్పాటు చేసుకోకుంగా నిర్లక్షంగా వ్యవహిస్తున్నారని పేర్కొన్నారు. పాలక వర్గాన్ని సర్పంచ్ తనయుడు ఇబ్బందులకు గురిచేస్తూ పంచాయితీ రాజ్ చట్టం 2018 నిబంధనలను ఉల్లంఘించారాని నిరూపణ కావడంతో సర్పంచ్‌ను, పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్‌నబీ పర్వదినం



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకుంటున్న మైనార్టీ ముస్లింలు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక అయిన మిలాద్ ఉన్‌నబీ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు జరిగి ముస్లి సోదరుకలు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్‌ను మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి రవి, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు రవి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెరముళ్ళ నర్సింలు, కంది మండల జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ అంజద్, చేర్యాల ప్రభాకర్, యూనిస్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా వినాయక నిమజ్జనం



వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న చింతా ప్రభాకర్

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 28,ప్రభాతవార్త:**

సంగారెడ్డి పట్టణం పరిధిలో వినాయక నిమజ్జనోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. పట్టణంలోని ఆయా వార్డులలో కొలువుదీరిన వినాయకులను సంగారెడ్డి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను సంగారెడ్డి మున్సిపల్ అధికారులు చేశారు. నిమజ్జనం కోరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసినట్లు సంబందిత అధికారులు తెలిపారు. సాయంత్రం ఆయా వార్డులలోని వినాయకులను నిమజ్జనం చేయడానికి భక్తిశ్రద్ధలతో కోలటాలు,పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను రాష్ట్ర చేనేత అబివృద్ది సంస్థ చైర్మేన్ చింతా ప్రభాకర్,స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ బోంగుల విజయలక్ష్మి,బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు బోంగుల రవి,విజేందర్‌రెడ్డి, నర్సింలు, విష్ణు,జలందర్‌రావు తదితరులు ఉన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి పటిష్టత భద్రత

### శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు
### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
### ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, సెప్టెంబర్28 ప్రభాతవార్త:**

పండుగలను మత సామరస్యంగా జరుపుకోవాలని, నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. గురువారం వినాయకుల నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగ ఉన్నందున జిల్లా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. ఏ వర్గం వారికైనా ఇతరుల వలన ఇబ్బందికర సమస్యలు తెలెత్తితే పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప స్వతహాగా వ్యవహరించకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. వినాయక మండపాల వద్ద నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం చేసేందుకు క్రేన్ల ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూంలో ఏర్పాట్లతో పాటు గజ ఈతగాళ్ల నియామకం, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా శోభాయాత్ర సమయంలో విద్యుత్ తీగలు విగ్రహాలకు తగలకుండా చూసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదన్నారు. శోభాయాత్ర సందర్భంగా జిల్లాలోని అన్ని వైన్ షాప్‌లను మూపి వేయడం జరుగుతుందని, ఎవరైనా నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్ ఉంటాయి కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్,సెప్టెంబరు28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. గురువారం రోజున పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో రూ 3లక్షల విలువ గల చేపపిల్లలను రాష్ట్ర ఫిషరీస ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవిందర్‌తో కలసి వొదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో 49,87,876 చేపపిల్లలను వొదిలినట్లు తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేందుకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో మత్స్యకారులు సముద్రంలో చేపలు పట్టుకునే విధంగా గ్రామాలలోని చెరువుల్లో పడుతున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం చెరువులపై ప్రభుత్వం మత్స్యకారులకు హక్కు కల్పించడంతో పాటు ఉచితంగా చేపపిల్లలను సైతం పంపిణీ చేస్తూ పెరిగిన చేపలను మత్స్యకారులు పట్టుకుని అమ్ముకుంటూ ఆర్థిక అభివృద్ది చెందడం సంతోషకరమైన విషయమన్నారు.అనంతరం పోతారం(ఎస్)లోని శుభం గార్డెన్‌లో హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడ మండలాలకు చెందిన మత్స్యకారులు 835 మందికి గుర్తిపు కార్డులు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ రవిందర్‌తో కలసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యకారులను గుర్తించిడంతో పాటు రాష్ట్రంలో ప్రథమంగా సిద్దిపేట జిల్లాలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తున్నారన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులకు ఇప్పటి వరకు ప్రభుత్వం 33వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు వారు చాపలు అమ్ముకునేందుకు ప్రత్యేక వాహనాలకు వెయ్యి కోట్లు గతంలో అందించడంతో పాటు నూతనంగా మత్స్యకారుగా వచ్చిన వారికి వాహనాల కొనుగోలు కొసం మరో వెయ్యి కోట్లు కేటాయించబోతుందన్నారు.గతంలో మాదిరిగానే ఆటోలు,టూవిల్లర్లు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పురుషులకు మత్స్యకార సొసైటీ ఉన్నట్లుగానే మహిళలకు కూడా ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు.రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్‌లో ఇప్పటి వరకు 3లక్షల 50వేల మంది ముదిరాజ్‌లు కభ్యత్వం కలిగిఉన్నారన్నారు.వారి విజ్ఞప్తి మేరకు హుస్నాబాద్‌లో ముదిరాజ్ సంక్షేమ భవన ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానససుభాష్,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనవాస్‌రెడ్డి,అక్కన్నపేట జడ్పీటిసి భూక్య మంగ శ్రీనివాస్,కోహెడ ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్,నాయకులు పెసరు సాంబరాజు,బొల్లి శ్రీనివాస్,పెసరు రాజేశం,పెండల ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ చెరువులో చేపపిల్లలు వొదులుతున్న ఎమ్మెల్యే,రాష్ట్ర ఫిషరీస్ చైర్మెన్

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ముగ్గురు గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కుల విలువ రూ 55వేల చెక్కులను పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు.

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి



మాట్లాడుతున్న బీజేపి నాయకులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పరిశ్రమ యాజమాన్యం ఇతర రాష్ట్రాల వారికి మొదటి ప్రాదాన్యత ఇస్తుందని బీజేపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ఆరోపించారు. గురువారం చిన్నశంకరంపేటలో బిజేపి మండల అధ్యక్షుడు పోగుల రాజుతో కలిసి మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు నర్సింలు, దశరథ్, రాజు, శ్రీనివాస్, ఆకుల రాజులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి కొనసాగుతున్న వలసలు

**దుబ్బాక, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని గోసాన్‌పల్లి గ్రామాని చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మనోహర యాదవ్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. గురువారం స్థానికి దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి చేరారు.దుబ్బాక మండల బిజెపి అధ్యక్షుడు అంబటి శివప్రసాద్ గౌడ్, బూత్ అధ్యక్షుడు అక్కదేవి రెడ్డి, గౌతమ్ గౌడ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**-మొహ్మద్ ప్రవక్త జన్మదిన ర్యాలీ**

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



కొడంగల్‌లో మిలాద్ ఉన్ నబీ ర్యాలిలో పాల్గొన్న ముస్లీం సోదరులు

**కొడంగల్, సెప్టెంబర్ 28ప్రభాతవార్త**

మిలాద్ ఉన్ నబీ(మొహ్మద్ ప్రవక్త జన్మదినోత్స వం)ను పురస్కరించుకొని ముస్లీం సోదరులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం కొడం గల్ పట్టణంలోని జామే మసీదు నుంచి నినాదాలతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వ ర్‌రెడ్డిలు వేర్వేరుగా ర్యాలీలో పాల్గొని ముస్లీం సోదరులకు పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మొహ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరబావాన్ని బోధించారని ఆయన చూపిన సన్మార్గంలో పయనిస్తు ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్ధిం చాలన్నారు. మొహ్మద్ ప్రవక్త జీవితాన్ని సూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తు వారి బోదనలను సార్ధకం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ముస్లీం మతపెద్దలు మన్నాన్ రహబార్, మక్కా మసీదు ఇమామ్ అబ్దుల్‌కరీం, ఎస్ఎం. గౌసన్, ఎస్బీ. గుల్షన్, ఎండీ. షాకీర్ తదితరులు మాట్లాడుతు మొహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు. మొహ్మద్ ప్రవక్త చరిత్రలో సున్ని ముస్లీంలతో మొదటి ఉత్సవాలు 12వ శతాబ్దం సిరియాలో నూరోద్దీన్ అద్వర్యంలో జరిగినట్లు పేర్కొన్నారు. మీలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని 12 రోజుల పాటు మసీదుల్లో మొహ్మద్ ప్రవక్త ప్రాశస్త్రాన్ని, జీవితగాధ, జీవనశైలిని వివరించారు. అంతకుముందు మైనార్టీ నాయకుడు ఎస్ఎం. గైసన్ అద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు. అనంతరం పోలీసుస్టేషన్ సమీపంలోని మహిబుసుబాని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేను ముస్లీం సోదరులు ఘనంగా సనా ్మనించారు. కార్యక్రమంలో ముస్లీం సోదరులు, మైనార్టీ నాయకులు, టీఆర్ఎస్ నాయకులు మధుసు దన్‌యాదవ్, ఎకే. యుసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ రావయ్యా బొజ్జ గణపయ్య



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోరి కర్ణంగూడ గామంలో శ్రీ అంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని అదే గ్రామానికి చెందిన యంపల్ల వినయ్ రెడ్డి రూ. లక్ష ఇరవైరెండువేలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో భజన మండలి చైర్మెన్ యంపల్ల మైపాల్, నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, యంపల్ల పరశురాం తదితరులున్నారు.

**భాగ్యనగర్ కాలని ఆధ్వర్యంలో...**

ఇబ్రహీంపట్నం మున్సి పాలిటీలోని భాగ్యనగర్ కాలని వెల్ఫేర్ ఆసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎసిపి కె. ఎస్. రావు, సిఐ రామకృష్ణలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వర్కాల పరమేష్, కమల్‌నాథ్ రెడ్డి, బొబ్బిలి ప్రవీణ్, కొంగర సత్తిరెడ్డి, జనిగె పాండు తదితరులున్నారు

## ఔషధరంగంలో అవకాశాలు వినియోగించుకోవాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

ఔషధ రంగంలో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని న్యూహైట్ ఫార్మా టెక్నాలజీ ఎండీ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్స వంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏయూ ఫార్మసీ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'ఫార్మసిస్ట్ స్ట్రెంగైనింగ్ హెల్త్ స్స్యాంస్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు సదస్సులో మాట్లాడుతూ ఫార్మసిస్టుల ప్రాధాన్యత, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కలి ్పంచారు. ఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, ఫార్మా డీన్ డాక్టర్ వసుధభక్షిలు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపన్యాసం, కాంపిటీషన్, ఎన్ఎస్ఎస్ బ్లడ్ గ్రూప్ డిటక్షన్ శిభిరం నిర్వహించినట్లు తెలిపారు. సదస్సులో భాగంగా ఉపన్యాస పోటీలు నిర్వహించగా ఉత్తమ ఉపన్యాసం చేసిన సబియ, అశితలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా 350 మంది విద్యార్థులు బ్లడ్ గ్రూపు డిటక్షన్ శిభిరంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ అధ్యాపకురాలు సదస్సు కన్వీనర్ కె. రమాదేవి, కో-కన్వీనర్ ఎన్. స్వప్న, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పి. నవీన్, బి. రాయుడు, డి.స ంతోషిప్రియ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## హరినాథ్‌రెడ్డి వర్ధంతి..నాయకులు నివాళులు



చౌదరిగూడలో హరినాథ్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

యువతను క్రీడా, రాజకీయ రంగాల్లో హరినాథ్‌రెడ్డి ప్రోత్సహించారని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సింగారం చౌరస్తాలో గురువారం చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్‌డిసీ) మాజీ డైరక్టర్ స్వర్గీయ మన్నెం హరినాథ్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పి. భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వి. సత్తయ్యగౌడ్, వార్డుసభ్యులు ఆర్. బోజిరెడ్డి, ఎం. సుధాకర్, నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు బి. నాగేశ్‌గౌడ్, ఎస్‌టీ సెల్ అధ్యక్షులు ఎస్. సురేశ్‌నాయక్, మండల బిసి సెల్ అధ్యక్షులు ఎం. రమేశ్, నాయకులు బి. దావిద్‌రెడ్డి, పి. రాజశేఖర్‌రెడ్డి, బి. జంగయ్య, శ్రావణ్‌నాయక్, వెంకటేశ్‌యాదవ్, దేవుసింగ్‌నాయక్, గౌతమ్ నాయక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సార్‌నగర్‌లో వాడవాడల వినాయకుడి శోభాయాత్ర..

**సంజీవరెడ్డినగర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఎస్సా ర్‌నగర్ ఉమేష్ చంద్ర స్టాచ్ వద్ద వినాయకుడి నిమజ్జనోత్స వం సందర్భంగా శోభాయాత్రకు వస్తున్నటువంటి భక్తులకు అన్నదానం కొరకు ఏర్పాటు చేసిన మండపంలో నిర్వాహకులు భవాని షబ్కర్ ఎస్సా ర్‌నగర్ సీనియర్ సిటీజన్ కౌన్సి ల్ సభ్యులను ఆహ్వానించి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్ కౌన్సిల్ సభ్యులు సహదేవ్‌గౌడ్, మాణిక్‌రావు, అరవింద్‌గౌడ్, లింగమయ్య, మాధవరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సమీకరించిన నిధులు అవసరాలకు ఉపయోగం

శామిర్‌పేట సెప్టెంబర్28, ప్రభాతవార్త : టెక్నాలజీ సొల్యూషన్స్ కంపెనీ వరానియం క్లౌడ్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ద్వారా రూ. 49.46 కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. కంపెనీ రైట్స్ ఇష్యూ సెప్టెంబర్ 28న ప్రారంభం కానుంది దీని ధర ఒక్కో షేరుకు రూ. 123గా ఉంది. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు తీర్చడానికి కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చడానికి ,సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలు ఉపయోగిస్తారు. రైట్స్ ఇష్యూ అక్టోబర్4న ముగిస్తున్నట్లు తెలిపింది.

# సజావుగా వినాయక నిమజ్జనం: సీపీ చౌహాన్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

గణేశ్ నిమజ్జనం సజావుగా సాగేలా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకునా ్నమని రాచకొండ సీపీ డిఎస్. చౌహాన్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని లక్ష్మినారాయణచెరువు (మినిట్యాంక్‌బండ్)పై జరుగుతున్న గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ఆయన గురువారం రాత్రి పరిశీలించారు. ఈసందర్భంగా చెరువు కట్టపై చేసిన ఏర్పాట్లను ఆయన చూసి అధికారులతో మాట్లాడారు. వినాయక నిమజ్జన సమయంలో ఏలాంటి ప్రాణనష్టం జరుగకుండా ఈసారి పూర్తిగా 3 ఆటోమేటిక్ క్రేన్ యంత్రాలను చెరువుకట్టపై ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. నిమజ్జనం జరిగే మార్గాలలో సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్, పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. టిఎస్ఎస్‌పీడీసిఎల్ డిఈ భాస్కర్‌రావు, ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఇ సతీష్‌కుమార్, సిబ్బంది నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేసి పర్యవేక్షిస్తున్నారు. సీపీ వెంట మల్కాజ్‌గిరి డివిజన్ పోలీసులు, ట్రాఫిక్ అధికారులు ఉన్నారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్, ఎదులాబాద్ కాలేరు సర్పంచ్ సురేశ్, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, సహకార సంఘం డైరక్టర్ ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డు సభ్యులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్, పీర్జాదీగూడ, బోడుప్పల్, చిలుకానగర్, నాచారం, మేడిపల్లి, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గత 11 రోజులుగా పూజలందుకున్న గణనాధులను భారీ ఊరేగింపులతో ఇక్కడికి తరలించి చెరువులో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు.



ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ డిఎస్. చౌహాన్

# సిసి కెమెరాల ఆధారంగా నిందితుల గుర్తింపు ..రిమాండ్

- మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా బంగారు పుస్తెలతాడు చోరీకి యత్నం
- జగ్గంగూడ చేరువలో బైక్‌పై నిందితులు వచ్చి పారిపోగా పట్టుకున్న వైనం
- పోలీసు సిబ్బందికి రివార్డుల ప్రధానం అభినందించిన డిసిపి, ఎసిపి



.శామీర్‌పేట పోలీసులకు రివార్డును అందజేసిన పేట్‌బషీరాబాద్ ఎసిపి సిహెచ్ రఘునందన్‌రావు దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**

జగ్గంగూడ సమీపంలో రోడ్డున ఓ మహిళ తోటి మహిళలతో కూలి పనికోసం నడుచుకుంటూ వెళ్తుండగ ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆ మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును చోరీ చేసే యత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆమె పుస్తెలతాడును గట్టిగ పట్టుకుని కేకలు వేయటంతో ఆ దుండగులు అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు రంగంలోకి దిగారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జగ్గంగూడ గ్రామానికి చెందిన మహిళ తోటి మహిళలతో కలిసి కూలీ పని కొరకు జగ్గంగూడ వైపున నుంచి లాల్‌గడిమలక్‌పేట్ గ్రామం వైపునకు బయలు దేరారు. అయితే బైక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఆపి ఈ రోడ్డు మేడ్చల్ వైపునకు వెళ్తుందా అంటూ అడగటం, అంతలోనే ఆ మహిళ చెబుతుండగ ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లటానికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించగ ఆ వెంటనే ఆ మహిళ పుస్తెలతాడు గట్టిగ పట్టుకుని కేకలు వేయటంతో బైక్‌పై వచ్చిన దుండగులు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే బాధిత మహిళ ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు రంగంలోకి దిగారు. సిసి కెమెరాలు పరిశీలించి ఆ దుండగులను పట్టుకోవటానికి అన్వేషణ గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయంలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేపట్టారు. దీనిలో భాగంగ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రాజు ఆధ్వర్యంలో ఎస్ఐ మునీందర్, కానిస్టేబుల్ మహేశ్, హెచ్‌జిఓ సుబ్బారెడ్డిలు టీమ్‌గ ఏర్పడి సిసి కెమెరాల సహాయం, ఆధారాలతో అట్టి గుర్తుతెలియని వ్యక్తుల జాడను చేధించారు. ఈ నెల 27వ తేదీన వారిని అదుపులోకి తీసుకుని విచారించగ వారు చేసిన నేరాన్ని అంగీకరించటంతో రాజన్న-సిరిసిల్ల జిల్లాకు చెందిన మమ్మద్ ఫారుఖ్(25), ఒర్సు ప్రశాంత్(25), జలపతి రాజేశ్ (26)లు అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. నేరస్తులను పట్టుకున్న విధానంలో పోలీసులు చాకచక్యంగ వ్యవరించిన తీరును స్టేషన్‌హౌజ్ ఆఫీసర్ (సిఐ) ఎం. నిరంజన్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రాజు, ఎస్ఐ మునీందర్, కానిస్టేబుల్ మహేశ్, హెచ్‌జిఓ సుబ్బారెడ్డిలను మేడ్చల్ జోన్ డిసిపి డాక్టర్ పి. శబరీష్, పేట్‌బషీరాబాద్ ఎసిపి సిహెచ్ రఘునందన్‌రావులు వారిని అభినందించి సిబ్బందికి క్యాష్ రివార్డును అందజేశారు.

## దీనబంధుకాలనీ గణపతిని దర్శించుకున్న కొరడాల నరేష్

**మూసాపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి కూకట్‌పల్లి డివిజన్‌లోని దీనబంధుకాలనీ స్థానిక బిజెపి నాయకుల, బస్తి పెద్దల ఆహ్వానం మేరకు 6వ రోడ్‌లోని గణపతిని శేరిలింగంపల్లి బిజెపి నాయకులు డాక్టర్ కొరడాల నరేష్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం చివరి రోజున స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉన్నదని దేవుడు బస్తి ప్రజలను నిత్యం ఆరోగ్యంతో సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీనబంధుకాలనీ బస్తి అధ్యక్షులు మహేందర్ నాయక్, జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, ఎల్లం నాయుడు, యల్లమ్మబండ నాయకులు బాబు అనిల్‌రెడ్డి శ్రీనాధు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజాదేవి

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద గురువారం కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగారావు, అధ్యక్షుడు సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### హృదయాలను పులకరింపుజేసిన అక్కినేని శతగీతావళి

**రవీంద్రభారతి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో వర్ధమాన గాయకులు సీల్‌వెల్ సినీసుస్వరాలు-42 శీర్షికన 12గంటలపాటు నిర్విరామంగా ఎఎన్ఆర్ నటించిన సినిమాల్లోని ఆణిముత్యాల్లాంటి శత గీతాలను సుమధుర వీనుల విందుగా ఆలపించి ప్రేక్షకుల హృదయాలను పులకరింపజేసి సినీసంగీత లోకంలో విహరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా విశిష్టఅతిథులు రాంకి, కుసుమభోగరాజు, ఆమని, రవీంద్రనాథ్ తదితరులతో కలిసి ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల నుండి విచ్చేసిన గాయకులను అక్కినేని సంగీత పురస్కారంతో సత్కరించి గానకౌముది బిరుదును, నగర గాయకులు సుభాష్, శ్రీనివాస్, మల్లికార్జునరావు, రమేష్, సీతారామయ్య, కళ్యాణి, మంజుల, సుగుణసుందరి, రాజకుమార్, శ్రీదేవి, రోహిణి, వెంకటేశ్వరరావు తదితరులకు ఎఎన్ఆర్ సంగీత పురస్కారాలను ప్రదానంచేసి క్రమశిక్షణకు, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ విభిన్నమైన పాత్రల్లో అద్భుతంగా నటించిన పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావును తలచుకొంటూ ఆయన పేరున గాయకులు పురస్కారాలందించడం ఎంతో ఔచిత్యమని నిర్వాహకులు సీల్‌వెల్ సీఈఓ బండారు సుబ్బారావు, శృతిలయ కార్యదర్శి ఆమనిల కళాసేవలను కొనియాడారు.

## ఐఎంసిసి జాతీయ అధ్యక్షుడిగా పోకల కిరణ్

**సైఫాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** దండోరా ఉద్యమంలో గత 24 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పోకల కిరణ్ ఇండియా మాదిగ అండ్ చమార్స్ కౌన్సిల్ (ఐఎంసిసి) జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడు జిల్లా సత్యమంగళంలో జరిగిన అన్ని రాష్ట్రాల జాతీయ స్థాయి ప్రతినిధుల కౌన్సిల్ సమావేశంలో కిరణ్‌ను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని కౌన్సిల్ సభ్యుడు గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో స్వార్థం ఏరుగని కిరణ్ జాతి ఆత్మగౌరవం కోసం ఆనేక అవమానాలకు గురై, పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైలు జీవితాన్ని గడిపారని, ఆర్థిక ఇబ్బందులతో ఆనార్యోగానికి గురైనప్పటికి మాదిగ జాతి ప్రయోజనాల కోసం దక్షిణ, ఉత్తర భారతదేశంలో ఎంతో కృషి చేశారని కౌన్సిల్ సభ్యుడు తెలిపారు.

## గణేష్ నామస్మరణలతో దద్దరిల్లిన బషీర్‌బాగ్

**సైఫాబాద్, సెప్టెంబరు 28ప్రభాతవార్త:** గణేష్ నామస్మరణలతో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు బషీర్‌బాగ్, లిబర్టి తదితర ప్రాంతాలు దద్దరిల్లాయి. నగరం, శివారు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించేందుకు బషీర్‌బాగ్ మీదగా తరలి వెళ్ళారు. జై గణేషా, జైజై గణేషా నినాదాలు మారుమ్రోగాయి. మూడు అడుగుల ఎత్తు వినాయకుడి నుంచి 30 అడుగులపైన ఉన్న వినాయకుడిని మండపాల్లో భక్తులు ఊరేగించుకుంటూ భక్తి గీతాలతో, డ్యాన్సులతో వినాయక సాగర్‌వైపుకు తరలివెళ్ళారు. రకరాల రంగులతో, వివిధ అకృతుల్లో ఉన్న గణేష్‌లు భక్తులను ఎంతో అకట్టుకున్నాయి. రోడ్డుకు ఇరువైపుల భక్తులు నిలబడి వినాయకుడి మండపాలను దర్శించుకున్నారు. కాగా సాయంత్రం కొద్ది సేపు వాన కురవడంతో భక్తులు తడిసి ముద్దయినారు.

## టికెట్లు రాకుండా మంత్రి కేటీఆర్ అడ్డుకుంటున్నారు

**పిడమర్తి రవి**

**తార్నాక, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఎంతో మంది ఉద్యమకారులకు టిఎకెట్లు రాకుండా మంత్రి కేటీఆర్ అడ్డుకుంటున్నారని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి రవి ఆరోపించారు. బీఎస్ఎఫ్ 17వ వార్షికోత్సవ వేడుకలను బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఓ. యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిడమర్తి రవి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించింది ఓ. యూతో పాటు ఆయా యూనివర్సిటీల విద్యార్థులన్నారు. అయితే పదవులు ఎలాంటి ఉద్యమా ల్లో లేని వారు అనుభవిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌కు ఐక్య, గుగుల్ కంపెనీలు వస్తే నిరుద్యోగ సమస్య తీరదని ప్రభుత్వ శాఖల్లో ఉండే ఖాలీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. విద్యా వ్యతిరేక బీఆర్ఎస్‌ను గద్దెదింపాల్సి న అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గ్రూప్1, గ్రూప్ 2 పరీక్షలు రద్దు చేసి విద్యార్థుల భవిష్యతుతో ఆడుకుం టుందన్నారు. విద్యార్థుల పక్షనా పోరాడుతున్నది బీఎస్ఎఫ్ అన్నారు. కార్యక్రమంలో బిఎస్ఎఫ్ నాయకులు సదన్, పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్, గ్రేటర్ అధ్యక్షులు మొగిలిద్ద ప్రసాద్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకట్, ఓయూ అధ్యక్షులు జోగు నరేందర్, దర్శనం జాన్, మంగళపల్లి ప్రవీన్, చెవుల కిషన్, బాలస్వామి, పాల్గొన్నారు.

# ముగిసిన ఎమ్మెల్యే మాధవరం పాదయాత్ర

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో కూకట్‌పల్లి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 45 రోజులుగా పాదయాత్ర నిర్వహించిన ఆయన కెపిహెచ్ బిడివిజన్‌లోని స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని పాదయాత్రను గురువారం ముగించారు. అనంతరం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిస్తూ మాట్లాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు ఎంతో సహకరించారని నేడు సమస్యలు లేని నియోజకవర్గంగా కూకట్‌పల్లి నిలవబోతోందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. వర్షాలను సైతం తట్టుకునేటట్లు భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలు ఎక్కడికక్కడ సీసీ రోడ్లు, 24 గంటలు విద్యుత్ అలాగే తాగునీరుకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో సఫలీకృతమయ్యామని అన్నారు. ఈ సందర్భంగా కెపిహెచ్‌బి కాలనీలోని మహిళా, చిల్డ్రన్ పార్క్‌లను ఏర్పాటు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. దాదాపు 122 కోట్ల రూపాయలతో నాలా, రిటర్నింగ్ వాల్ కోసం శంకుస్థాపనచేశామని తెలిపారు. పాదయాత్రలో ప్రజలు తెలిపిన సమస్యలను అన్ని పరిష్కరిస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్ రూమ్‌లు వచ్చేలా కృషి చేస్తామని ఇప్పటికే చాలామందికి నిష్పక్షపాతంగా అందిచామని గుర్తు చేశారు. బిజెపి కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో అయినా డబుల్ బెడ్ రూమ్‌లు అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ఇంటింటికి నీళ్లు వస్తుంటే ప్రజలు మంగళహారతులు పడుతున్నారని తెలిపారు. ఎంపిగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఏనాడు కూడా నియోజకవర్గంకి రాలేదని, ప్రజా సమస్యలు తెలుసుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు అసత్య ఆరోపణలు తప్ప ప్రజలకోసం ఆలోచించరని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి సీఎం కెసిఆర్‌ను ఆశీర్వదించండని పిలుపునిచ్చారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**ఆదర్శ లారీ ఓనర్స్‌గణేష్ మండపంలో**

## 111 కిలోల లడ్డూ బహూకరణ

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ వైఎంసీఏ సమీపంలోని సిద్ధివినాయక దేవాలయం వద్ద ఆదర్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో రూ. 200 టోకెన్ తీసుకున్నవారికి లక్కీడ్రాతీసి 111 కిలోల లడ్డూను విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం. పెంటేశ్, అధ్యక్షుడు దండుగుల ముత్యాలు, కోశాధికారి పి. సాయికుమార్‌గౌడ్, ప్రతినిధులు నరి ్సంహగౌడ్, లక్ష్మణ్‌రావ్, శ్రీనివాస్ విజేందర్, అశోక్, రమేశ్ జైన్, శివ, పాల్గొన్నారు.

### వేలంలో రూ. లక్షా 20 వేలు పలికిన లడ్డూ



వేలంలో లడ్డూ దక్కించుకున్న స్నృన్‌జిత్‌గౌడ్

**బేగంపేట సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ తాతాచారి కాలనీలో యంగ్‌స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 49వ సంవత్సరం నిర్వహించిన లడ్డూ వేలంలో లక్షా 21వేలకు పాట పాడి మ్యాడాల స్నృంజిత్‌గౌడ్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు పొన్నబోయిన్ సురేష్ యాదవ్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో గడచిన ఏడాది లడ్డూకు పాట నిర్వహించగా 87వేలపోయిందని, ఈ ఏడాది 49వ సంవత్సరం లడ్డూ లక్షా 21వేలు పోయిందన్నారు.

**గణపతి బొప్పా మోరియా..ఆదాలడ్డూ కాలియా..**



వేలంలో లడ్డూ దక్కించుకున్న నిఖిల్‌కుమార్

**గన్‌ఫౌండ్రి, సెప్టెంబర్ 28ప్రభాతవార్త:** భారీ పోలీసు బలగాల మధ్య వినాయక నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగిసింది. పదిరోజుల పాటు యువజన సంఘాలు, బస్తీ సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన నిర్వాహకులు గురువారం నిమజ్జనానికి తరలించారు. పాత నగరంతోపాటు గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలోని వాడవాడలా నెలకొల్పిన వివిధ రూపాల లంబోధరుని ప్రతిమలను నిర్వాహకులు నిమజ్జనానికి తరలించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు స్వాగత వేదికలను ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చే వినాయక విగ్రహాలకు స్వాగతం పలికారు. కాగా ఉప్పుగూడ వినాయకనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో లక్ష 80 వేలకు ఎ. నిఖిల్‌కుమార్ వేలపాటంలో లడ్డు కొనుగోలు చేశారు. కాగా పురానాపూల్, జుమ్మెరాత్‌బజార్, దూల్‌పేట, చుడీబజార్, చాక్నవాడి, గోషామహల్, బేగంబజార్‌చత్రి, బేగంబజార్, భర్తన్‌బజార్, ఫీల్‌ఖానా, గౌలి గూడ, సిద్దంబర్‌బజార్, ఉస్మాన్‌గంజ్, ఉస్మాన్‌షాహి అశోక్‌బజార్ తదితర ప్రాంతాలలో వినాయలను అందంగా అలకరించుకుని నిమజ్జనోత్సవానికి ఊరేగింపులో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గోషామహల్, సుల్తాన్ బజార్, అబిడ్స్ ఎసిపిలు బాల గంగిరెడ్డి, నరేందర్‌రావు ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు అదనపు పోలీసు బలగాలతో బందోబస్తును నిర్వహించారు.

### భక్తులకు అన్నదానం

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ స్టేషన్ పాలిక బజార్ వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మోండా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు, సికింద్రాబాద్ హాకర్ ్సయూనియన్ నగర అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రతినిధులు మేకల అశోక్, లతీఫ్, బబ్లూ ్య, ప్రకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పులిహార ప్యాకెట్ల పంపిణీ

**బేగంబజార్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికలో భక్తులకు పులిహోరా, వాటర్ ప్యాకెట్లు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ(రాజు), ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్, కోశాధికారి రాకేష్‌లతోపాటు హార ్న్ చిన్నారులు వినాయక, అయ్యప్ప భక్తి గీతాలను ఆలపించారు. గోషామహల్ నియోజక వర్గంలోని ఆయా ప్రాంతాలనుంచి భారీ విగ్రహాలను తరలించారు. నియోజకవర్గంలో సుల్తాన్‌బజార్, బడిచౌడి, పుత్లీబౌలి, కందస్వామిలైన్, ఇసామియాబజార్, హన్‌మాన్ టేకిడి తదితర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలు నిమజ్జనోత్సవానికి శోభయాత్రగా తరలివెళ్లాయి. ఎంజె మార్కెట్ చౌరాస్తా వద్ద వేసిన స్వాగత వేదిక నుంచి నాలుగు ప్రాంతాల నుంచి తరలివచ్చే వినాయ విగ్రహాలకు స్వాగతం పలికారు. జైశ్రీరాం, జై గణేష్‌మహారాజ్‌కి అంటూ నినాదాలతో ఈ ప్రాంతం పూర్తిగా దద్దరిల్లిపోయింది. రకరకాలైన భాజభంత్రీలతో యువకుల కేరింతలు, నృత్యాలు ఊరేగింపులో అట్టహాసంగా కనిపించాయి.

### లంబోదరుడికి ఘనంగా వీడ్కోలు

**గోషామహల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** పదిరోజులపాటు పూజలందుకున్న శివ పార్వతిల తనయుడు గణనాధునికి అశేష భక్త జనం ఘనంగా విడ్కోలు పలికారు. సుందరంగా అలకరించబడిన వాహనాలపై భక్తి శ్రద్ధలతో వినాయ విగ్రహాలను నిమజ్జనానికి వినాయకసాగర్‌కు తరలి వెళ్లాయి. మేళతాళాలు, యువత కేరింతలు, నృత్యాల నడుమ ఊరేగింపులు సాగాయి. వినాయకమజ్జనోత్సవానికి తరలివెళ్తున్న వినాయక ప్రతిమలకు ఎంజె మార్కెట్ చౌరస్తా వద్ద స్వాగత వేధిక నుంచి కేంద్ర మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు తోపాటు ఉత్సవ సమితి ప్రతినిధులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరగడం సంతోషదాయకమన్నారు. భక్తులకు మంచినీటి ప్యాకెట్లను అందచేశారు. గౌలిగూడ భజరంగ్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఉగ్ర నర్సింహుడు వినాయకుడికి అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి ప్రత్యేక పూజలు చేసి శోభయా త్ర నిర్వహించారు.

**గౌలిగూడ జలమండలిలో 45వేల మంచినీటి ప్యాకెట్లు పంపిణీ...**

వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అఫ్జల్‌గంజ్ చౌరస్తా వద్ద డిజిఎం జగదీష్ పర ్యవేక్షణలో గౌలిగూడ జల మండలి సెక్షన్ మేనేజర్ సందీప్ ఆధ్వర్యంలో సుమారు 45వేల మంచినీటి ప్యాకెట్లను భక్తులకు అందచేశారు. బేగంబజార్ ఎపిసిపిడిసిఎల్ ఇంజనీర్లు కూడా విద్యుత్ అంతరాయం కలుగకుండా విద్యుత్ సరఫరాను అందచేశారు.

## పార్కులోని ఆక్రమణ తొలగింపు

**అల్వాల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** పార్కులో అక్రమంగా వెలిసిన నిర్మాణాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు గురువారం తొలగించారు. మచ్చ బొల్లారం పార్కు ఆక్రమణకు సంబంధించి జడ్‌సి వద్దకు ఫిర్యాదు రావడం జరిగింది. తక్షణం స్పందించిన ఆమె ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని ఎసిపి సైయిద్దీన్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఎసిపితో పాటు సెక్షన్ అధికారి రాజేందర్ గౌడ్ పర్యవేక్షణలో నిర్మాణాన్ని తొలగించారు. ఓల్డ్ అల్వాల్ ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వెలిసిన నిర్మాణాలపైనా చర్యలు తీసుకున్నారు.

### యువతలో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యం

శంషాబాద్ సెప్టెంబర్28, ప్రభాతవార్త : ప్రముఖ ప్రైవేట్ రంగ జనరల్ బీమా సంస్థ హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తన 21వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముంబయిలో ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ అవార్డు జూనియర్ క్విజ్ 8వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలేను నిర్వహించింది. ఇందులో 150 నగరాలకు చెందిన 2.200 ప్లస్ పాఠశాలల నుంచి విద్యార్థులతో పోటీ పడి జైపూర్‌లోని కేంబ్రిడ్జ్ కోర్ట్ హైస్కూల్‌కు చెందిన ధరియా మరియు వైభవ్ రాయ్ విజేతలుగా నిలిచారు. హెచ్‌డిఎఫ్‌సీ ఎర్గో 2016 నుంచి యువతలో బీమా అక్షరాస్యత ను పెంపొం దించేందుకు, బీమా గురించి అవగాహన కల్పించేందుకు మరి యు ఎక్కువ మంది బీమాను తీసుకోవడాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది 8,9వ తర గతి విద్యార్థులకు బీమా అవేర్‌నెస్ అవార్డు జూనియర్ క్విజ్‌ని నిర్వహిస్తోంది.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## చల్లపల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభం

**టేక్మాల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని చల్ల పల్లి గ్రామంలో అందోల్ ఎమ్మెల్యే శాసన సభ్యులు క్రాంతికిరణ్, మెదక్ జడ్పీచైర్పర్సన్ హేమలతలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 15 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్పర్సన్ మాట్లాడుతూ చల్లపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుం టున్నట్లు ప్రకటించారు. గ్రామాన్ని దత్తత తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎలకుర్తి ఏల్లమ్మ ఆలయం వద్ద ఉన్న బోరుకు మోటరు మంజురు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**అక్కన్నపేట, సెప్టెంబరు28, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండల కేంద్రా నికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దరావత్ తిరుపతినాయక్ తం డ్రి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వొడితల సతీష్కుమార్ గురువారం రోజున వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. పరామర్శించిన వారిలో జడ్పిటిసి భూక్య మంగ్రశీనివాస్, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు తిరుపతినాయక్, మాలోతు సత్యం, మోతీలాల్నాయక్, శ్రీను పాల్గొన్నారు.

## జెసిబి, ట్రాక్టర్స్ అసోసియేషన్కు సర్పంచ్ అభినందనలు

**అక్కన్నపేట, సెప్టెంబరు28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో దుర్గమ్మ గుడి నిర్మాణ విషయంలో దాతల సహకారం కావాలని సర్పంచ్ ము త్యాల సంజీవరెడ్డి ద్వార తెలుసుకున్న జెసిబి, ట్రాక్టర్స్ అసోసియోషన్ సభ్యులు జిల్లా శ్రీనివాస్తో పాటు గణపతి ట్రాక్టర్స్ అసోసియోషన్, అక్కన్నపేట ట్రాక్టర్స్ అసోసియోషన్ అధ్యక్షులు కాశబో యిన యాద గిరి మిత్ర బృధం, లంబ మహేందర్ మిత్ర బృదంతో పాటు ట్రాక్టర్ల యజమానులు రమేష్ ఆధ్వర్యంలో గుడి నిర్మాణ పనులకు కావాల్సిన మట్టిని ఉచితంగా లోడ్ అన్లోడ్ చేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరిం చిన సభ్యులను సర్పంచ్ సంజీవరెడ్డి శాలువాలతో సత్కరించారు.

## ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలు

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** అశా కార్యకర్తల న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. అశా కార్యకర్తలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు చేపట్టిన సమ్మె గురువారంతో 4వ రోజుకు చేరుకోవడంతో అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని 16 నెల కరోనా అలవెన్స్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఫిక్స్డు వేతనం ఇవ్వాలన్నారు. అశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకుంటే మంత్రులను అడ్డుకుంటామన్నారు. సీఐటీయూ నాయకులు మద్దెల అంజనేయులు, అశా కార్యకర్తలు బాల మణి, కవిత, మాలతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట : ఎంపి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపి ప్రభాకర్రెడ్డి

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్రావు సహకారంతో ట్రస్మా అధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ స్థాయి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందికి గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపి కొత్త ప్రభాకర్రెడ్డి, సర్పంచ్ రంగనమైన రాములు, ఎంపిటిసి సుతారి నర్సింలు, అత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ట్రస్మా ప్రతినిధులు ఎడ్ల శీనివాస్రెడ్డి, సత్తు మహిపాల్రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది కోసం మంత్రి హరీష్రావు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది సద్వినియోగం చేసుకొని అరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అం జిరెడ్డి, పార్టీ నాయకులు గొట్టం రాధాకృష్ణ, సాన యాదగిరి, సూకురి లింగం, ట్రస్మా ప్రతినిధులు కుంట రాజు, చార్వాక కుమార్తో పాటు నియోజకవర్గంలో ప్రైవేటు టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ముచ్చటగా మూడో సారి సిఎం కెసిఅర్ నేతృత్వంలో బిఅర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరు తుందని బిఅర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులుగౌడ్, బిఅర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, కొమురవెల్లి ఉప సర్పంచ్ కొండ శ్రీధర్, పొట్ల చెరువు తిరుపతి, విష్ణులు తెలిపారు. గురువారం వారు విలేక రులతో మాట్లాడారు. జనగామ నియోజకవర్గంలో సైతం మూడో సారి బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచితీరుతారని తెలిపారు. సిఎం కెసిఅర్ ప్రజా సంక్షేమం, అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బిఅర్ ఎస్కు అండగా నిలువాలన్నారు.

## సేంద్రీయ ఎరువులపై రైతులకు అవగాహన

**నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, సెప్టెంబర్ 28. ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలో గురువారం రైతులకు సేంద్రీయ ఎరువుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కౌడిపల్లి మండలం తునికి లోగల రామానాయుడు ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ , కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్లోని ఇబ్రాహీం పట్నం లోగల గ్రీన్ ఫీల్డ్ ఇనిస్యూట్ అఫ్ అగ్రికల్చర్ నాలుగవ సంవత్సరం విధ్యార్థులు సేంద్రీయ ఎరువుల పై అవగాహన కల్పించారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సునితాలక్ష్మారెడ్డి

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

### -రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి

**కొల్చారం, సెప్టెంబర్28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన చాకలి శేఖయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం లాంటిదని, వారిని ఆపదలో ఆదుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటంబాలకు జెడ్పీటీసీ ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న జెడ్పీటీసీ మహేష్గుప్త

**శివ్వంపేట, జూలై28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో అకస్మాత్తుగా చనిపోయిన మూడు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన శివ్వంపేట, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్గుప్త ఉదార స్వభావమిది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. అదే గ్రామానికి చెందిన కమ్మరి భాస్కర్, మోనంగారి యాదగిరి, పెద్దపులి సాయికిరణ్లు అకస్మాత్తుగా మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్గుప్త హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లి ఒక్కో కుటుంబానికి 5 వేల చొప్పున మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడొద్దని, ఇంకేమైనా అవసరం ఉంటే తనను కలవాలని సూచించారు. బాధిత కుటుంబ సభ్యులు మహేష్గుప్తకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులుగౌడ్, వైస్ ప్రెసిడెంట్ పిల్ల శివకుమార్, డాక్టర్ పాండ్ర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు అందజేత



2 లక్షల రూపాయల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్రెడ్డి

**శివ్వంపేట, జూలై28 ప్రభాతవార్త:** మృతి చెందిన కుటుంబానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్రెడ్డి గురువారం పరామర్శించి పార్టీ సభ్యత్వం కింద 2 లక్షల రూపాయల చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అధైర్య పడొద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మదన్రెడ్డి గుర్తు చేశారు. చిందు మురళి చనిపోవడం తనను కలిసివేసిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృ ష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ బానోత్ రవినాయక్, శివ్వంపేట మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్గుప్త, ఎమ్మెల్యే మదన్రెడ్డి ముఖ్య అనుచరుడు కొడకంచి శ్రీనివాస్గౌడ్, నాయకులు జంగం విజయ వెంకటేష్, వారాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట మెడికల్ ఆఫీసర్ను విధుల నుండి తొలగించాలి

### -సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం



చెవిలో పువ్వులు పెట్టుకొని తమ నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

**కొల్చారం, సెప్టెంబర్28 ప్రభాతవార్త:** ఆశావర్కర్లను కించపరుస్తూ వ్యంగంగా మాట్లాడిన రంగంపేట మెడికల్ ఆఫీసర్ను విధుల నుండి తొలగించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో వినూత్న రీతిలో ఆశావర్కర్లు దీక్ష చేశారు. చెవిలో పువ్వులు పెట్టుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. దీక్ష చేస్తున్న ఆశావర్కర్లకు సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు మల్లేశం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రంగంపేట మెడికల్ ఆఫీసర్ తన నిరంకుశ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. సమ్మె నోటీసు ఇవ్వడానికి వెళ్లి ఆశావర్కర్లను కించపరుస్తూ అవహేళన చేసిన మెడికల్ ఆఫీసర్పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మల్లేశం డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకు బహిరంగంగా క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మదన్రెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబర్ 28. ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు మురళీ ఇటీవల మరణించాడు. అయితే మృతుడు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుక్నుందున మృతుడికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా 2 లక్షల మంజూరు కాగా అట్టి చెక్కును నర్సాపూర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్రెడ్డి చేతుల మీదుగా మీతుడి భార్య చిందు సంతోష కు రండు లక్షల భీమా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్రెడ్డి తో పాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు అశోక్గౌడ్, ఫైడి శ్రీధర్గుప్త, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగచంద్రశేఖర్, శివ్వంపేట అధ్యక్షులు రమణగౌడ్, అమర్సింగ్, శివ్వంపేట మండల కోశాధికారి బండారి గంగధర్, రవినాయక్, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేశ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ముస్లీం సోదరుడి బియ్యం విరాళం

**నర్సాపూర్, సెప్టెంబర్ 28. ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆ గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమానికి గురువారం ఆవంచ గ్రామానికి చెందిన ముస్లీం సోదరుడు కరీమొద్దీన్ తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం బస్తాను విరాళంగా ఇవ్వడం జరిగింది. ముస్లీం సోదరుడై ఉండి హిందు పండగైన వినాయకుడి మండపం వద్ద అన్నదానానికి బియ్యం ఇవ్వడం సంతోష కరమైన విషయమని ఆవంచ గ్రామంలో పలువరు చర్చింకుంటున్నారు. ఈ సందర్భంగా బియ్యం దాత కరీమొద్దీన్ను పలువురు గ్రామస్తులు అబినందించయారు.



ఆర్డీవో కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహిస్తున్న అంగన్వాడీలు

## ఆర్డీవో కార్యాలయం ఎదుట వంటావార్పుతో నిరసన

**మెదక్ అర్బన్, సెప్టెంబర్228 ప్రభాతవార్త :** మెదక్ ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం అంగన్వాడీలు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ తమ శ్రమకు తగిన వేతనం ఇవ్వడం లేదని గత 18 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, తమ సంక్షేమ శాఖకు చెందిన మంత్రి సత్యవతి రాథోడ్ పట్టించుకోవడం లేదన్నారు. పిల్లలు పుట్టినప్పటి నుండి వారు పెద్ద వారై వాళ్ల పిల్లలకు జన్మనిచ్చేంత వరకు తాము పనిచేస్తూనే ఉంటామని, మాకు కనీస వేతనం ఇవ్వాలని ధర్నా చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంతకుముందు ఆర్డీవో కార్యాలయం ముందు బతుకమ్మ ఆడారు. అలాగే వంటావార్పు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి : మున్సిపల్ చైర్పర్సన్




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, సెప్టెంబరు28, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం రోజున స్వచ్ఛత మి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూరాబా గాంధీ బాలి కల విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు తడి, పొడి చెత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ పాఠశాల నుండి తరలించె చెత్తను విద్యార్థులు తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాని అందించాలని, వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ పరిసరాలను సైతం తామే శుభ్రపరచుకోవాలన్నారు. ఇప్పుడు జరిగే స్వచ్ఛత కార్యక్రమాలు భవష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనం తరం పారిశుద్య కార్మికులు సారయ్య ఆధ్వర్యంలో పిల్లలకు తడి, పొడి చెత్తలను వేరు చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం నిర్వహించిన పోటీలో గెలుపొందిన విజేతలు హాసిని, అమూల్య, హర్షితలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మమత, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిన్నచూపు

### -డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్



మాట్లాడుతున్న డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్

**హుస్నాబాద్, సెప్టెంబరు28, ప్రభాతవార్త :** దళితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ మండిపడ్డారు. గురువారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్లో ఏర్పాటు చేసిన సంఘం మండల సమితి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూస్తున్న ఈ ప్రభుత్వాలకు కర్రు కాల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఇక నైనా ప్రభుత్వాలు తమ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఇక రాష్ట్రంలో దళితులకు అందించే దళిత బంధు పథకం అర్హులకు అందడం లేదని అర్హులందరికి దళితబంధు అందించాలని డిమాండ్ చేవారు. అనంతరం సంఘం మండల సమన్వయ కమిటిని బిడి బాలయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం మండల కన్వినర్గా శాగా లక్ష్మణ్, కోకన్వినర్గా పొన్నాల స్వప్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి చిన్న రాజయ్య, జనగాం రాజ్కుమార్, జంగం ప్రశాంత్, స్వప్న, శ్రీనివాస్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

### -దివ్యాంగుల కోఆపరేటీవ్ కార్పోరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి



మాట్లాడుతున్న దివ్యాంగుల కోఆపరేటీవ్ కార్పోరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి

**హుస్నాబాద్, సెప్టెంబరు28, ప్రభాతవార్త :** అక్టోబర్ 1న హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి దివ్యాగుల సమా వేశాని కి ఈ ప్రాంత దివ్యాంగులు అధిక సంఖ్యలో మాజరై విజయవంతం చేయాలని దివ్యాంగుల కోఆపరేటీవ్ చైర్మెన్ వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్కుమార్తో కలసి దివ్యాగుల సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 1న నిర్వహించనున్న ఈ సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్కుమార్, ఎమ్మెల్యే వొడితల సతీష్కుమార్, హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో శీలం రాజిరెడ్డి, మెడబోయిన వెంకటేష్, సరిత, ఆవుల పద్మ, రాజు, సంపత్, రాజశేఖ ర్రెడ్డి, సమ్మయ్య, లింగయ్య, కనుకయ్య, శ్రీనివాస్, బిక్షపతి, సత్తయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో విరోచింతంగా పోరాడింది గొల్లకూర్మలే

### సంఘం అధ్యక్షుడు ఉడుతల మల్లేశం యాదవ్

**దుబ్బాక(అక్బర్పేటభూంపల్లి), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో విరోచింతంగా పోరాడింది గొల్లకుర్మలే అని గొల్లకూర్మలను మరిస్తే ప్రభుత్వాలు పడిపోవల్సిందే అని జాతీయ గొల్ల కూర్మల కాపర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉడుతల మల్లేశం యాదవ్ విమర్శించారు. గురువారం అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలో గొల్లకూర్మలు గొర్లతో ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. చాల సేపు వాహనాలు నిలిచిపోయాయి. భూంపల్లి పోలీసుల చోరవతో గొల్లకూర్మలు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఉడుతల మల్లేశం యాదవ్ మాట్టాడుతూ... గొర్రెల కొనుకోలు కోసం ప్రభుత్వం నేరుగా డబ్బులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తామని తెలుపడంతో ఆరు నెలల క్రితం డిడిలు కట్టినప్పటీకీ నేటికీ గొర్రెల పంపిణీ చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షాలు లేకుండా ప్రతి లబ్ధిదారుడికి నేరుగా ఒక్క లక్ష 75 వేల రూపాయలు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్ళు నిండిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం మూడు వేల పెన్సన్ తోపాటు ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 6 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటిం చాలని కోరారు. గొర్రెల మేతకు తీసుకువెళ్లడానికి ప్రతి గ్రామాంలో ప్రభుత్వం 20 ఎకరాల భూమి కొనుగోలు చేయడంతో పాటు గొర్రెల షెడ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గొల్ల, కురుపల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బొల్లు ఎల్లం, లోకేష్, బొల్లు స్వామి, జిల్లా గొల్ల కుర్మల సెల్ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, గొల్ల కుర్మల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదమల్లు, గొల్ల కుర్మల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండబోయిన రాజు, కోనపురం బాలమల్లు, చిన్ననిజాంపేట కుర్మ సంఘం అధ్యక్షుడు కొనపురం కనకయ్య, ఛౌదర్పల్లి పర్శరాములు, ఎనగుర్తి లక్ష్మీన్ , నగరం రాజు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్గౌడ్

## నీరాకేఫ్ సెంటర్ను ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టడం సరైంది కాదు

**చేర్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** హైదరాబాద్ నెక్లెస్ రోడ్లో రాష్ట్ర ప్రభుత్వం నీరాకేఫ్ సెంటర్ను ఏర్పాటు చేసి ఐదు నెలలు కాకముందే మళ్ళీ ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తుందని దానిని గీతా కార్మికులందరు వ్యతిరేఖించాలని తెలం గాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ తెలిపారు. గురువారం స్థానిక పట్టణంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మికుల సమావేశంలో అరుణ్ పాల్గొని మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం పోరాట ఫలితంగానే నీరాకేఫ్ను ఏర్పాటు చేశార న్నారు. ప్రయివేటు సంస్థలకు అప్పగించకుండా టాడి కార్పొరేషన్ ద్వారా నిర వ్వహించాలని లేదంటే గీతకార్మికులమంతా వ్యతిరేఖిస్తామ న్నారు. ప్రభుత్వం వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేరిండ్ల శ్రీనివాస్, అంబాల బుచ్చిరాములు, గుడాల గణేష్, పోతుగంటి ప్రసాద్ పచ్చిమడ్ల రాము లు, గొట్టిపర్తి రాజు, గుడాల రాజయ్య, పోతుగంటి రమేష్, చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



దీక్షలో కూర్చున్న బీజేపి నాయకులు

**చేర్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** చేర్యాలను రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని జేఏసి నాయకులు చేస్తున్న దీక్షలు గురువారం 18వ రోజుకు చేరుకోగా దీక్షలో బీజేపి నాయకులు పాల్గొ న్నారు. వారికి జేఏసి నాయకులు కండువాలు కప్పి దీక్షను ప్రారం భించారు. అనంతరం బీజేపి నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని గత కొన్ని ఏండ్లుగా ఆం దోళన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రాంతం మీద సవతి తల్లి ప్రేమ చూపుతూ డివిజన్ అంశాన్ని పట్టించుకోకపోవడం అసమర్థత పాలనకు నిదర్శనమన్నారు. ఇప్ప టికైన వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్గౌడ్, సంజీవులు, మహేం దర్రెడ్డి, రాందాసు తదితరులు పాల్గొన్నారు.

## భగత్సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



భగత్సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**చేర్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై భగత్ సింగ్ పోరాట స్ఫూ ర్తితో ఉద్యమించాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. గురువారం భగత్సింగ్ 116 జయంతిని పురస్కరించుకుని చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, కోడిపల్లి రాజు, సనాది బాబు, గుజ్జుక రమేష్, తుమ్మల ప్రభాస్, పల్లె లచ్చయ్య, ఎండి. షాదుల్లా, తుమ్మ ఇస్తారి, రమేష్, కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సడక్ బంద్ను విజయవంతం చేయాలి



కొత్తదొమ్మాట గ్రామంలో ప్రచారం చేస్తున్న జేఏసి నాయకులు

**చేర్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని నేడు నిర్వహించబోయే సడక్ బంద్ను విజయంతం చే యాలని జేఏసి నాయకులు అందె అశోక్ పిలుపునిచ్చారు. గురువా రం మండలంలోని కొత్తదొమ్మాట గ్రామంలో నేడు బంద్ కార్యక్రమా నికి ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఆయన వెంట కర్రె నర్సిం హులు, కర్క మహేందర్రెడ్డి, కొలిపాక వెంకటయ్య, శెట్టె బాపు రాజు, తిరుపతి, అంజయ్య, బస్వరాజుల కనకయ్య, రేకులపల్లి నవీ న్రెడ్డి, కొలిపాక ఆంజనేయులు, వెంకటేశ్, శ్రీకాంత్, పరమేష్, రాజు తదితరులు ఉన్నారు.

## పైతరలో అన్నదాన కార్యక్రమం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పైతర గ్రామంలో వినాయక మండపం వద్ద బీఆర్ఎస్ నాయకులు, యూత్ ఐకాన్ యాబన్నగారి రవితేజారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.


భగత్‌సింగ్ జయంతిని జరుపుకుంటున్న సభ్యులు

## సంగారెడ్డిలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహాయ కార్యదర్శి గడ్డం పాండురంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్, సెప్టెంబర్28 ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన తిరుడి సునీత అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంది. సునీతది నిరుపేద కుటుంబం కావడంతో సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో 21 వేల చెక్కు మంజూరు అయ్యింది. గురువారం బిజెపి సీనియర్ నాయకులు రాజాగౌడ్ లబ్దిదారులకు చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అదేశాల మేరకు చెక్కును అందజేసి నట్లు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు పిట్ల రాము, పాపని రామకృష్ణ, మహేష్,ప్రవీణ్, దాస్, కుమార్, నవీన్, కమలాకర్, కన్ని తదితరులు పాల్గొన్నారు

## వడ్డేపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం


మాట్లాడుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గనుప లక్ష్మారెడ్డి

**రాయపోల్, సెప్టెంబర్28 ప్రభాతవార్త :** రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా 36 పశువులకు సాధారణ చికిత్సలు, 3 పశువులకు గర్భధారణ ఎదసుదులు, 26 దూడలకు నట్టల నివారణ మందులు అందినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గనుప లక్ష్మారెడ్డి, డాక్టర్ సయ్యద్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం పాడి రైతులకు గోపాలమిత్ర సేవలు, పశువైద్య శాల ద్వారా సేవలు,సంచార వాహనాలు 1962 ద్వారా మూడు అంచల సేవలు అందిస్తుం దన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 156 గోపాల మిత్రుల ద్వారా దాదాపు 3 లక్షల పశువులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.నెల రోజుల నుండి ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించి పశువులలో వచ్చే సమస్యలను అధిగమించి పాల దిగుబడులు పెరిగే విధంగా ప్రభుత్వం ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులు తమ యొక్క పాలను దళారులకు కాకుండా సహకార సంఘాలను ఏర్పరచుకొని విజయ డైరీకి పాలు పోసి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు.

## దోమల మందు పిచికారీ

**రాయపోల్, సెప్టెంబర్28 ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులు ప్రభలకుండా ఉంటాయని గ్రామ సర్పంచ్ మన్నె రంగమ్మ అన్నారు.గురువారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో దోమల నివారణలో భాగంగా గ్రామంలో దోమల మందు పిచికారి చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం దోమ కాటుతో వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలల్లో నీరు నీల్వలు లేకుండా చూడాలని గ్రామ ప్రజలకు ఆమె సూచించారు.

## హరిత విప్లవానికి సృష్టికర్త స్వామినాథన్ మృతి తీరనిలోటు

### -ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):** భారతదేశంలో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్.స్వామినాథన్ మృతి తీరని లోటు అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మెజార్టీ ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగ అభివృద్ధికి స్వామినాథన్ ఎంతో శ్రమించారన్నారు. కొత్త వంగడాలను సృష్టించడం ద్వారా దేశంలో ఆహార ధాన్యాల కొరత లేకుండా అనేక హైబ్రిడ్ వంగడాలను స్వామినాథన్ కనిపెట్టారన్నారు. స్వామినాథన్ ఆలోచనలకు అనుగుణంగానే వ్యవసాయ ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించిందని అన్నారు. తన జీవిత కాలం వ్యవసాయ రంగం కోసం రైతుల శ్రేయస్సు కోరి అనునిత్యం శ్రమించిన స్వామినాథన్ దేశ చరిత్రలోనే తనదైన ముద్ర వేసుకున్నారని, ఆయన మృతి దేశానికే తీరని లోటు అన్నారు.

## అక్బర్‌పేటభూంపల్లి మండల కుమ్మరి నూతన కార్యవర్గం ఎన్నిక

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** కుమ్మరులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి అని భూంపల్లి మండల కేంద్రంలో వివిధ గ్రామాల కుమ్మరి సంఘం సభ్యులు భూంపల్లి పోలీస్ స్టేషన్ నుండి రామేశ్వరంపల్లి కూడవెల్లి రామలింగేశ్వర స్వామి వరకు బైక్ ర్యాలీగా వెల్లి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలో భాగంగా అక్బరపేట భూంపల్లి మండల కుమ్మరి సంఘం నూతన అధ్యక్షుడిగా నక్షత్ర స్వామి, ఉపాధ్యక్షుడిగా కుమ్మరి బాగులు , ప్రధాన కార్యదర్శి బూర బాలమల్లు, ఎస్ బాలయ్య, కార్యవర్గ సభ్యులు దుబ్బరాజం, సిద్ది రాములు, చంద్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నక్షత్ర స్వామి మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ది కోసం తమ వంతుగా కృషి చేస్తానని, గ్రామాల్లో ప్రతి కుమ్మరి సంఘం సభ్యులను కలుపుకొని కుమ్మరి సంఘం అభివృద్ది కోసం పనిచేస్తాని తెలిపారు. మమ్ములను ఎన్నుకున్నందుకు గాను సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. కుమ్మరి సంఘం సభ్యులు కుమ్మరి నర్సింలు, చౌదర్‌పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరెంకు కుమార్, కుమ్మరెంకు శ్రీనివాస్, కుమ్మరి చిన్న కుంటయ్య, పెదరాయిని రాజయ్య, కుమ్మరి భాను, సత్తయ్య,యాదయ్య, ఖాజాపూర్ వెంకటయ్య పాల్గొన్నారు.


తుర్కవడగావ్‌లో వినాయకుడిని నిమర్జనానికి తరలిస్తున్న భక్తుల దృశ్యం


గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాథులు


నారింజ ప్రాజెక్టులో వినాయకులను నిమర్జనం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


సంగారెడ్డిలో వినాయకులను నిమర్జనానికి తరలిస్తున్న భక్తులు

# గంగమ్మ ఒడిలోకి గణపయ్య

### కొత్తూర్ నారింజలో..

**జహీరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినం రోజున అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో కొలువుదీరి 11 రోజుల పాటు భక్తులచే నిత్యపూజలందుకున్న ప్రథమ పూజలందుకునే పార్వతీ దేవి తనయుడు ఏకదంతుడు గురువారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. పట్టణంలోని ఆయా వార్డులలో, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో భక్తులచే పూజలందుకున్న వక్రతుండుడిని భక్తులు అందంగా ముస్తాబ చేసిన వాహనాల్లో ప్రతిష్టించుకుని భజనలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ, యువకుల నృత్యాలు, తీన్‌మార్ స్టెప్పుల మధ్య బొజ్జగణపయ్యను ఉరేగింపుగా తీసుకుపోయి మరో మారు పూజా కార్యక్రమాలు నిర్వహించి లంబోదరుడిని పూజించి గంగమ్మ ఒడికి తరలించారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన మట్టి ఉండ్రాళ్ల గణపయ్యను సంఘం అధ్యక్షులు బెజుగం రాజ్‌గోపాల్, ప్రధాన కార్య దర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి క్రిష్ణ, ఉపాధ్యక్షులు పాపండయ్య, కె బాల్ చెందర్, కొత్తూర్(బి) సర్పంచ్ జగదీశ్వర్‌లు, సంఘం సభ్యులు పూజలు నిర్వహించి గణేశుడికి బైబై చెప్పారు.

### తుర్కవాడగావ్‌లో ..

**కంగ్టి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని తుర్కవడగావ్ గ్రామంలో శ్రీ యోగి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం రోజున కొలువు దీరిన ప్రథమ పూజలందుకునే పార్వతీ దేవీ తనయుడు వినాయకుడిని గ్రామ భక్తులు 11 రోజుల పాటు భక్తి శ్రద్దలతో పూజ కార్యక్రమాలు నిర్వహించి దైవ దర్శనం చేసుకున్నారు. ఏకదంతుడిలో చేతిలో ఉంచిన లడ్డును వేలం వేయగా 30వేల రూపాయలకు బల్చకూరి సురేష్ వేలంలో దక్కించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సైతం బొజ్జగణపయ్యను గంగమ్మ ఒడికి ప్రశాంత వాతావరణలో భక్తి శ్రద్దలతో తరలించారు.

### పుల్కల్‌లో..

**పుల్కల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గణేశ చవితి పర్వదినం రోజున కొలువుదీరిన పార్వతీదేవి తనయుడు ప్రథమ పూజలందుకునే ఏకదంతుడు 11 రోజులు భక్తులతో నిత్యపూజలందుకుని భక్తులకు బైబై చెబుతూ గంగమ్మ ఒడికి చేరుకున్నారు. నిమర్జన కోసం విక్రతుండుల శోభా యాత్ర శోభాయమానంగా కొనసాగింది. చౌటకూరు మండలంలో కొలువుండి భక్తులచే పూజలందుకున్న ఏకదంతుడు గురువారం గంగమ్మఒడికి చేరుకున్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీలో నిమర్జన కార్యక్రమం భక్తి శ్రద్దలతో కొనసాగింది. శోభాయాత్ర ఫోటోలను, వీడియోలను భక్తులు తమ సెల్‌ఫోన్‌లో బందించుకోవడం కానవచ్చింది.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** 11 రోజుల పాటు భక్తులచే నిత్యపూజలందుకున్న వినాయకులను గురువారం ఘనంగా, ప్రశాంతంగా గంగమ్మ ఒడికి (నిమర్జనం) తరలించారు. పట్టణంలోని ఆయా వార్డులలో కొలువున్న గణపతులను అందంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్టించుకుని పట్టణంలోని ప్రధాన రహదారి గుండా నిమర్జనానికి తరలుతున్న విఘ్నేశ్వరులను సార్వజనిక్ ఉత్సవ కమిటి అధ్యక్షులు అల్లాడి వీరేశం, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, ఉత్సవ కమిటి బాధ్యులు, హిందూ సంఘాల నాయకులు గొల్ల భాస్కర్, సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, విజయకుమార్, వైద్యనాథ్, ఆర్ సుభాష్, శ్రీనివాస్‌గుప్తా తదితరుల ఘనంగా స్వాగతం పలికారు. నిమర్జన కార్యక్రమం ప్రశాంతంగా సాగేలా డిఎస్‌పి వి రఘు, సిఐ బి రాజుల పట్టణ ఎస్‌ఐ కె శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భారీ బందోబస్తును నిర్వహించారు.

### సంగారెడ్డి టౌన్‌లో..

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణ వాడ కాలనీలో నవరాత్రులు భక్తులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అందుకున్న వినాయకులు గురువారం గంగమ్మ ఒడికి తరలివెళ్లారు. నిమర్జన కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి అసెంబ్లి ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, అసెంబ్లి కన్వీనర్ పోచారం రాములు, కౌన్సిలర్ మందుల నాగరాజు, కసిని వాసు, జిల్లాల రాకేష్ గౌడ్, విజయ్‌కుమార్, నాయికోటి రాములు, శ్రీనివా స్‌రెడ్డి, భిక్షపతి, బ్రాహ్మణ వాడ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి బైబై చెప్పారు.

## 30న చలో హైద్రాబాద్ జయవంతం చేద్దాం

### ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు

**మనూర్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తారీఖున ఆర్యవైశ్య కార్పోరేషన్ సాధించుకునేందుకు హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే నిరసన దీక్షకు ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చలో హైద్రాబాద్‌ను జయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఆర్యవైశ్యుడిపై ఉందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మునిగాల మాణిక్ ప్రభు గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటగిరి సతీష్, ఉపాధ్యక్షులు కోటగిరి సత్యనారాయణలు సూచించారు. గురువారం మండల కేంద్రమైన మనూర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు హామి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెనిఫెస్టోలో పేర్కొన్నా ఇప్పటి వరకు హామిని అమలు చేయలేదని విచారం వ్యక్తం చేశారు. 30న హైద్రాబాద్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జిల్లాకు చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తోపాజి అనంత్‌కిషన్ గుప్తా, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్ గుప్తాల ఆధ్వర్యంలో జిల్లా నలుమూల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో చేరుకుని కార్యక్రమాన్ని జయవంతం చేయాలని హనుండ్లు, ధరంలక్ష్మణ్‌లు వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు దారం కృష్ణమూర్తి, పట్టణ ప్రధాన కార్యదర్శి దారం వీరేశలింగం, మండల సంఘం అధ్యక్షులు ఆత్మకూరి రాజు, బాధ్యులు సంతోష్‌కుమార్, యం హనుండ్లు, ధరం లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## సమస్యలపై రాజీలేనీ పోరాటాలు

### రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలపై రాజీలేనీ పోరాటాలు చేస్తుందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా జి.అనిల్, సిద్దిపేట పట్టణ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా రేగుళ్ల శ్రవణ్ నియామకం కావడంతో గురువారం జిల్లా కేంద్రంలో వారిని శాలువాలతో సత్కరించి మాట్లాడారు. విద్యార్థులు, విద్యా రంగ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటలు నిర్వహిస్తూ ఎన్ఎస్‌యుఐని మరింత బలోపేతం చేయాలన్నారు. నిరుద్యోగుల పక్షణ పోరాటం చేస్తున్న ఘనత ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌కే దక్కుతుందన్నారు. నూతనంగా నియామకమైన అనిల్‌కుమార్, శ్రవణ్‌లు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్, నాయకులు ఎం.రాకేష్,సంతోష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వీరాపూర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

**బెజ్జంకి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గురువారం మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను అయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణానికి సహకరించాలని కోరుగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గ్రామంలో తన స్వంత ఖర్చులతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అంబేద్కర్ యుజవజన సంఘం సభ్యులు చిలుముల తరణ్, గాలిపల్లి శ్రీనివాస్, నాయకులు చిలుముల దేవదాసు, గాలిపల్లి రాయమల్లు, ప్రశాంత్, మోహన్, రమేష్, తిరుపతి, కుమార్, బాలయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుగా దేవదాసు

**బెజ్జంకి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల దేవదాస్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో నియామకం పత్రాన్ని గురువారం అందజేశారు. అనంతరం దేవదాసు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి,శ్రీనివాస్‌గుప్తా, సుధీర్‌రావు, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, దీటి రాజు, బాలనర్సు పాల్గొన్నారు.

## పార్థివేశ్వర కాలనీలో గుర్గంధం

**గజ్వేల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులోని పార్థివేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న కాలనీలో గత పది రోజుల నుండి అండర్ డ్రైనేజీ పైప్‌లైన్ జామ్ కావడంతో మురుగునీరు బయటకు వస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. బయటకు రావాలంటే దుర్గంధం రావడంతో ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా పారిశుద్ధ్యం లోపించి దోమలు, ఈగలు వ్యాప్తి చెంది రోగాల భారిన పడే అవకాశం ఉందని, ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.


అండర్ డ్రైనేజీ నుండి బయటకు వస్తున్న మురుగునీరు

## వేలాడుతున్న విద్యుత్ వైర్లు-పట్టించుకోని అధికారులు

**ఝరాసంగం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** విద్యుత్ వైర్లు నేలను తాకేలా వంగిపోతున్నా విద్యుత్ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద కరమని తెలిసినా అధికారులు నివారణ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన ఝరాసంగం నుంచి చీలపల్లికి వెల్లే దారిలో విద్యుత్ వైర్లు నేలను తాకుతున్నాయి. అటుగా వ్యవసాయ పొలాల్లో రైతులు తమ పనులు చేసుకునేందుకు నిత్యం తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పనులు చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నేలను తాకుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి ప్రమాదం జరుగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని, అందుకు పాలకులు అధికారులపై ఒత్తిడి తేవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కారముంగిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కారముంగి గ్రామంలో మల్లన్న దేవాలయం సమీపంలో గురువారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో విద్యుత్ సమస్యలు కొంత వరకు తీరాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్‌ల సహకారంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎంపిటిసి సభ్యులు గడ్డ రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గడ్డ రమేష్, బిఆర్ఎస్ నాయకులు ప్రహ్లద్ గౌలి, రైతులు పాల్గొన్నారు.

## అశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి

**తొగుట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** అశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ డిమాండ్ చేశారు.తొగుట తహశీల్దార్ కార్యాలయం ఎదుట అశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె గురువారంతో 4వ రోజుకు చేరుకుంది. 4వ రోజు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అశా కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అశా కార్యకర్తల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అశా కార్యకర్తలు ఎన్నో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెల్త్ కార్డు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అశా కార్యకర్తలు సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అశా కార్యకర్తల యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ, రాజకల, లక్ష్మీ, పద్మ, స్వేచ్ఛా, నవీన,సాజిద,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరి యాదవ్ పదవి కాలం మరో యేడాది పొడగింపు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులుగా పోచబోయిన శ్రీహరి యాదవ్ పదవి కాలం మరో యేడాది పొడిగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అయన పదవి కాలం ఈనెల 27తో ముగియడంతో మరో యేడాది పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో మరో యేడాది పాటు బాధ్యతలు అప్పగించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. జాతి సంక్షేమానికి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యుల నియామకం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** జిల్లా పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా సిద్దిపేట పట్టణానికి చెందిన నాయకం వెంకటేష్, దరిపల్లి శ్రీనివాస్‌లను రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం నియమించారు. జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా 18 మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన నాయకం వెంకటేష్, దరిపల్లి శ్రీనివాస్‌లు మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దిపేటలో మూడు రోజుల పాటు చాగంటి ప్రవచనాలు

### చాగంటికి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రాఖ్యాత అధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు సిద్దిపేటకు రానున్నారని ఉత్సవ సమితి అధ్యక్షులు శివ్వ శ్రీనివాస్,రావిచెట్టు హనుమాన్ దేవాలయ అర్చకులు వైద్య కృష్ణమాచార్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మైదానంలో కర పత్రాన్ని అవిష్కరించి వారు విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట ఉత్సవ సమితి అధ్వర్యంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాల కోసం సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో భారీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 30న, అక్టోబర్ 1,2వ తేదీలలో మూడు రోజుల పాటు అయన ప్రవచనాలు చెప్పనున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు సాయంత్రం 6.30 నుంచి 8.30 వరకు రెండు గంటల పాటు ప్రవచనం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వేదికపై సాయంత్రం 5 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు 10 వేల మంది ప్రవచనాలు వినడానికి వస్తారని తెలిపారు. భక్తుల కోసం తాగునీటి వసతి, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రవచనాలు వినడానికి వచ్చే వారికి ప్రవచన అనంతరం ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు అహ్వానం మేరకు చాగంటి సిద్దిపేటకు వస్తున్నారని తెలిపార. చాగంటికి స్వాగతం పలికేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సిద్దిపేట నియోజకవర్గంతో పాటు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో గంప శ్రీనివాస్, జిల్లా శ్రీనివాస్, కాచం కాశీనాథం, అనిల్ శ్రీనివాస్, గండె ఎల్లేష్, జిల్లా ఉదయ్, మధుసూదన్, కూర శ్రీనివాస్, శరభయ్య,పొశెట్టి శ్రీకాంత్, చింత శ్రీనివాస్, గంప నవీన్, కూర శశి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు తోబుట్టుగా సీఎం కేసిఆర్

**దుబ్బాక, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డకు లక్ష 16 అందిస్తుంది సిఎం కేసిఆర్ సర్కార్ అన్ని మెదక్ ఎంపి, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రబాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక పట్టణ పరిధిలోని రెడ్డి ఫంక్షన్ హల్ లో దుబ్బాక నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఎంపీ కార్యాలయంలో మైనారిటీ బంధు పథకంలో భాగంగా మైనార్టీలకు ఒక్క లక్ష రూపాయల చెక్కులను అందించారు.


ఉప్పర్‌పల్లిలో మోతిమాతను దర్శించుకుంటున్న ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం

## మోతిమాతను దర్శించుకున్న కార్పోరేషన్ చైర్మన్

**జహీరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలో కొలువుదీరి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న మోతిమాత ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నరోత్తంను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఆలయంలో నరోత్తం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు విజయ్‌మోహన్‌రెడ్డి డిసిసిబి డైరెక్టర్ కిషన్‌పవార్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటి డైరెక్టర్ శంకర్ నాయక్, మహ్మద్ యూసుఫ్, వినాయక్‌రెడ్డి, సర్పంచ్‌లు గోపాల్ భానోత్, కేసు నియక్ రాథోడ్, ఉమేష్ లాల్ రాథోడ్, రూప్‌సింగ్ రాథోడ్, కీరు, రామ్ శెట్టి, శేఖర్, రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యులు చందు జాదవ్, భరత్‌రెడ్డి, కిషన్ రాములు, అంజయ్య, పాండు, సందీప్, తులసీరామ్ రాథోడ్, అర్జున్ చౌహాన్, దేవిదాస్ జాదవ్, చంద్రు రాథోడ్, ధర్ము రాథోడ్, సంజీవ్ కుమార్, సుభాష్, గోపాల్, లాంబాజి చౌహాన్, బిక్కు రాథోడ్, వెంకట్, జ్ఞానేందర్, నర్సింలు, చెంద్రయ్య, వీరశెట్టి, బిక్కు, వై తరుణ్, యస్ గోపాల్, శ్రీకాంత్, మహ్మద్ షరీఫ్, చెంగల్ జైపాల్, మధు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

### -సంఘం మండల అధ్యక్షులు మహేష్‌బాబు ముదిరాజ్


మాట్లాడుతున్న మహేష్ బాబు ముదిరాజ్

**పుల్కల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాల్సి అవసరం ఉందని మండల ముదిరాజ్ సంఘం కన్వీనర్ మహేష్ బాబు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధి లోని బస్వాపూర్‌లోని ఏఎస్ గార్డెన్‌లో ఉమ్మడి పుల్కల్ మండల ముదిరాజ్‌ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ బాబు ముదిరాజ్ మాట్లాడుతూ బిసి డిలో ఉన్న ముదిరాజ్‌లను తక్షణమే బిసి ఏలోకి మార్చాలన్నారు. గౌడ కులస్థులకు అందచేస్తున్న పెన్షన్ మత్స్యకారులకు సైతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఫిషరీస్ భవనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని సూచించారు. రైతు భీమాలా మత్స్యకారులకు సైతం 5లక్షల భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ముదిరాజ్‌లకు రాష్ట్రంలో 10 శాసన సభ స్థానాలు, 5 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సభలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో చౌటకూరు మండల కన్వీనర్ సారా గోవర్దన్, పుల్కల్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లస్కరి ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లోకేష్ ముదిరాజ్, నాయకులు శివరత్నం, శ్రీనివాస్, రామ్ చందర్, మాజీ ఉప సర్పంచ్ నంది కంటి శ్రీనివాస్, మన్నె విఠల్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**వర్గల్, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం గౌరారం గ్రామానికి చెందిన చిరంజీవి అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను ఈనెల 20వ తేదీన పోగొట్టుకోగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గౌరారం ఎస్ఐ విజయభాస్కర్ సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో మొబైల్‌ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశారు. మొబైల్ ఫోన్ దొరికిన వ్యక్తి అందులో సిమ్ కార్డు వేసుకోవడంతో వెబ్‌సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సేకరించి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

